## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## తెలంగాణలో ఐదురోజులు వానలే వానలు..!




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 169 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 16 జూన్ 2025

### రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను

# ప్రారంభించండి

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన
- ఐటీఐలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి
- స్కిల్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం
- ఐటీఐల సిలబస్ అప్‌గ్రేడ్‌కు కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం



**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాల్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈసెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేసి దానిని ఐటీఐలకు అనుసంధా నిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు మిగతావి 2లో

# ఇరాన్‌లో 80 మంది మృతి

- గగనతలం మూసేసిన ఇజ్రాయిల్



**న్యూఢిల్లీ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయిల్ ఇరాన్ అణు కార్యక్రమాలపై దాడులు చేయడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరింది. టాప్ మిలిటరీ జనరల్స్, అణు శాస్త్రవేత్తలు టార్గెట్‌గా ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్ అణు కేంద్రాలు దారుణంగా దెబ్బతినడంతో పాటు కీలకమైన అధికారులు మరణించారు. ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌పై ప్రతీకార దాడులు చేస్తోంది. వందలాది మిస్సైళ్లతో ఇజ్రాయిల్ రాజధాని జెరూసలెంతో పాటు కీలక నగరాలైన టెల్ అవీవ్, హైఫా పై దాడులు చేసింది. శుక్రవారం ప్రారంభమైన ఈ సంఘర్షణ ఆదివారం కూడా కొనసాగింది. ఆదివారం తెల్లవారుజామున ఇరు దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నాయి. ఇరాన్‌లోని ఎస్పీఎన్డీ అణు ప్రాజెక్టు ప్రధాన కార్యాలయం అయిన ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంపై దాడులు చేసినట్లుగా ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) తెలిపింది. మిగతావి 2లో




# నేరగాళ్లకు నో ఎస్కేప్

### - అంబిస్ టెక్నాలజీతో క్రిమినల్స్‌ను ట్రాక్

**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తగా ఏదైనా నేరం జరిగితే... ముందుగా పాత నేరస్తుల డేటాను పోలీసులు పరిశీలిస్తారు. దాదాపు చాలా కేసుల్లో ఇదే ఆనవాయితీ ఉంటుంది. అంటే పాత నేరస్తుల క్రైమ్ తీరు.. వారి మోటో ఆధారంగా కేసులు ఛేదిస్తారు. అలాగే కొన్ని కేసుల్లో ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా కూడా క్రిమినల్స్ను పట్టుకుంటారు. ఇప్పుడు అందుకోసం కొత్త టెక్నాలజీ మిగతావి 2లో

### గౌరీకుండ్ సమీపంలో కుప్పకూలిన

# హెలికాప్టర్

### - ఆరుగురు మృతి..?!



**న్యూఢిల్లీ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** చార్‌ధామ్ యాత్రలో ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ కుప్పకూలింది. ప్రమాద సమయం లో హెలికాప్టర్‌లో పైలెట్, ఆరుగురు ప్రయా ణికులు మొత్తం ఏడుగురు ఉన్నారు. వారిలో ఐదుగురు మృతి చెందారు. రుద్రప్రయాగ్ జిల్లాలోని గుప్తకాశి నుంచి కేదార్‌నాథ్ వెళు ్తండగా ఈ ప్రమాదం జరిగింది. గుప్తకాశి నుంచి తెల్లవారుజామున 5.17 గంటలకు హెలికాప్టర్ ప్రయాణీకులను ఎక్కించుకొని కేదార్‌నాథ్‌కు బయలుదేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ దారితప్పి కూలినట్లు తెలుస్తుంది. ఇది అర్యన్ ఏవియేషన్ కు సంబంధించిన హెలికాప్టర్ గా గుర్తించారు. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ లో ప్రయాణిస్తున్న ఏడుగురిలో ఐదుగురు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రమాద మిగతావి 2లో

### తవ్వకాలు జరుపుతుండగా

# భారీ ప్రమాదం

### - కుప్పకూలిన 6 ఇళ్లు..12కి పైగా సమాధి!



**లక్నో, 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఉత్తరప్రదేశ్ మధురలో ఘోర ప్రమాదం వెలుగులోకి వచ్చింది. ఆరు ఇళ్లు కుప్ప కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకుని ముగ్గురు మరణిం చారు. అదే సమయంలో, చాలా మంది ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నట్లు సమాచారం, శిథిలాలను తొలగించడానికి సహాయక చర్యలు కొనసాగుతు న్నాయి. ఇళ్లు అకస్మాత్తుగా కూలిపో వడంతో ఆ ప్రాంతంలో గందర గోళం నెలకొంది. ఇక్కడి ఎన్‌క్లోజర్ (ఓపెన్ ల్యాండ్)లో జేసీబీతో తవ్వకం జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసు కుందని స్థానికులు తెలిపారు. మధురలోని గోవింద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ కచ్చా రోడ్డుపై మిగతావి 2లో

### ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు

# ఎన్నికల షెడ్యూల్



**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి మండలాల నుంచి నేతలు హాజరయ్యారు. ఒక్కో మండలానికి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించిన మంత్రి, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లా డుతూ.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. రేపటి క్యాబినెట్ సమా వేశంలో ఈ అంశంపై చర్చించి, స్పష్టమైన తేదీలు ప్రకటిస్తాం అని తెలిపారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని, ఆ తర్వాత సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు. ఎన్నికలకు రావడానికి 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కావున, మీరు మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లను వెంటనే గుర్తించి పరిష్కరి ంచి, సిద్ధంగా ఉండాలి," అని మంత్రివర్యులు సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేయాలని సూచించారు. "ప్రజలలోకి సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తీసుకెళ్లే బాధ్యత నాయకులదే. ఇప్పటికే అనేక పథకాలు ప్రజల దరి చేరాయి. రాబోయే వారం రోజుల్లో అర్హులైన రైతులకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్, వారి మిగతావి 2లో



### విద్య కోసం ఎన్ని నిధులైనా

# ఖర్చు చేస్తాం

- విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తు
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ కు 5 కోట్లు నిధులు మంజూరు
- విక్టోరియా మెమోరియల్ హోమ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల భవిష్యతే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తన పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని విక్టోరియా మెమో రియల్ హోమ్‌లో విద్యార్థులు, అధికారులు, స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతు ందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంతటి ప్రాధాన్యత మిగతావి 2లో

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి

# మాజీ మంత్రి హరీష్ రావు లేఖ



**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని మూడు దశల్లో బనకచర్ల వరకు తరలించేందుకు కేంద్రానికి PFR సమర్పించ డాన్ని హరీష్ రావు తీవ్రంగా ఖండిం చారు. ఇది తెలంగాణ హక్కులను కాలరా యడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు ప్రకారం, ఈ ప్రాజెక్టును కేంద్రం ఇంకా ఆమో దించకముందే ఏపీ యూనిలే టరల్‌గా ముం దుకు వెళ్లడం రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని, నదీజలాల బోర్డు నిబంధనలను ఉల్లంఘించడం. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జూన్ 13న కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాసి దీనిని వ్యతిరేకించి నందుకు హరీష్ రావు ఆయనను అభినందిం చారు. హరీష్ రావు లేఖలో పేర్కొన్న విధంగా, తెలంగాణ రాష్ట్రానికి గోదావరి జలాల్లో 969 టీఎంసీల వాటా ఉండగా, ఇప్పటివరకు 600 టీఎంసీల వినియోగం జరిగింది. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా ప్రాజెక్టుల DPRలు ఇంకా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పోలవరం ద్వారా 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే, గోదావరి ట్రిబ్యునల్ Annexure C ప్రకారం, తెలంగాణకు అదనంగా 157.5 టీఎంసీలు లభించాల్సిన హక్కు ఉందని హరీష్ రావు గుర్తుచేశారు. ఈ జలాలను SLBC, కల్వకుర్తి, మిగతావి 2లో

PCW తెలుగు దినపత్రిక

సోమవారం 16 జూన్ 2025

## రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు.ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలడస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేష్ రంజన్ , పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌లో 80 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

అణు అర్సెవ్ దాడి పెట్టిన ప్రదేశాన్ని కూడా టార్గెట్ చేసినట్లు వెల్లడించింది. ఇజ్రాయిల్ టెహ్రాన్‌లోని అతిపెద్ద చమురు డిపో అయిన షహ్రాన్‌ని టార్గెట్ చేసింది. శనివారం ఇజ్రాయెల్ దాడిలో అగ్నిప్రమాదం సంభవించిన తర్వాత, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం అయిన సౌత్ పార్స్ క్షేత్రంలో ఉత్పత్తిని కూడా ఇరాన్ పాక్షికంగా నిలిపివేసింది.ఇజ్రాయెల్ సైన్యం శుక్రవారం ఆపరేషన్ "రైజింగ్ లయన్"ను ప్రారంభించిన తర్వాత నుంచి ఇరాన్‌లో 78 మంది మరణించారని, 320 మందికి పైగా గాయపడ్డారని యూఎన్‌లోని ఇరాన్ రాయబారి వెల్లడించారు. మరోవైపు, ఇరాన్ జరిపిన దాడుల్లో కనీసం 10 మంది ఇజ్రాయిలీలు, 300 మందికి పైగా గాయపడినట్లు వెల్లడించింది. దాడులు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇజ్రాయిల్ తన గగనతలాన్ని పూర్తిగా మూసేసింది.

## ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్

(మొదటి పేజీ తరువాయి)

వారి ఖాతాల్లో జమ చేయబడుతుంది," అని మంత్రి పేర్కొన్నారు.మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు, నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా స్థానిక నాయకులదే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తవ్వాలి అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం అన్ని మండలాల నేతలకు ప్రత్యేక సూచనలు చేసిన మంత్రి, గెలుపు కోసం క్రమబద్ధమైన ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, డిండి వంటి పాత ప్రాజెక్టులకు వినియోగించే అవకాశం కలుగుతుంది.ఇటీవల ISRWD చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ పరిధిని విస్తరించడంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయం కూడా ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టులో వేసిన కేసుతో పాటు కేంద్రంతో చేసిన పదేళ్ల పోరాటం ఫలితంగా ఇప్పుడు 157.5 టీఎంసీల అదనపు వాటా కోసం వాదించే అవకాశం లభించిందన్నారు. తెలంగాణ నీటి హక్కులపై కేంద్రం ముందు గట్టిగా వాదించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు సూచించారు. ఏపీ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలన్న డిమాండ్‌ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు

**తిరుమల,జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లలో నిండి సేవా సదన్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 91,720 మంది భక్తులు దర్శించుకోగా 44,678 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.80 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా ఆదివారం సినీ ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. నటుడు సుమన్, రాజేంద్రప్రసాద్ వేరువేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేశారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.



## నేరగాళ్లకు నో ఎస్కేప్

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తెస్తున్నారు తెలంగాణ పోలీసులు. ఆ టెక్నాలజీ ఏంటి? ఎలా పని చేస్తుందో చూద్దాం. నేరాలు చేసేవారు ఇక తప్పించుకోలేరు. వరుసగా నేరాలు చేసేవారు ఇక తప్పించుకోలేరు... కొత్త టెక్నాలజీతో దుమ్ము దులిపేయనున్న పోలీసులు. ఎందుకంటే పోలీసులు కొత్త టెక్నాలజీతో దుమ్ము దులిపేయనున్నారు.. పోలీస్ శాఖ తెస్తున్న అంబిస్ టెక్నాలజీతో క్రిమినల్స్ఎక్కడున్నా వారి గత చరిత్ర ఆధారంగా పోలీసులకు ఇట్టే దొరికిపోతారు. ఇప్పటివరకు వేలిముద్రలకే పరిమితమైన పోలీసులు ఇక నుంచి నేరగాళ్ల కాలిముద్రలు కూడా సేకరించనున్నారు. ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబిస్ పరికరాలను రూపొందించారు. ఈ పరికరంతో నేరస్తుల కాలిముద్రలు, ఐరిస్, ముఖ కవలికలు, ఎత్తు, బరువు, చేతి రాత ఇలా ప్రతీ అంశాన్ని నిక్షిప్తం చేసే అవకాశం ఉంది. ఏదైనా నేరం జరిగినప్పుడు అది చేసినవారిని గుర్తించేందుకు పోలీసులు తమ వద్ద ఉన్న పాత నేరస్తుల వివరాలతో తెలుసుకోవచ్చు..నేరగాళ్ల వేలిముద్రలు, అరచేతి ముద్రలు తీసుకునేవారు.ఇప్పటివరకు నేరస్తులను గుర్తించేందుకు పోలీసులు అఫీజ్ టెక్నాలజీ వినియోగిస్తున్నారు. దీనితో లైవ్ స్కానర్ ద్వారా నేరగాళ్ల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మాత్రమే తీసుకునేవారు. అయితే నేరస్తులు తెలివితేటలతో తమ వేలిముద్రలు, అరచేతి ముద్రలను లైవ్ స్కానింగ్ లో క్లారిటీగా రాకుండాచూసుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. చాలాసార్లు దీని ద్వారా నేరస్తులను గుర్తించడంలో ఇబ్బందులు వసున్నాయి. అందుకే ఇక నుంచి దీనికి భిన్నంగా ఉండే చూసుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. చాలాసార్లు దీని ద్వారా నేరస్తులను గుర్తించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. అందుకే ఇక నుంచి దీనికి భిన్నంగా ఉండే అంబిస్ టెక్నాలజీని వినియోగించబోతున్నారు పోలీసులు.అంబిస్ టెక్నాలజీలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఇందులో ఆప్టిప్లెక్స్ ఆల్ ఇన్ వన్, ఐరిస్ స్కానర్, ఎప్సన్ వి 39 స్కానర్, లాజిక్ వెబ్ కామ్, హెల్త్ సెన్స్ బీఎస్ 161, ఎంఎస్ సీడీ పాపిలోన్ పామ్ లైవ్ స్కానర్ ఉంటాయి. వీటన్నింటి ద్వారా సేకరించే వివరాలను అంబిస్ డాటా బేస్లో నిక్షిప్తం చేస్తారు. ఏదైనా నేరం జరిగినప్పుడు అక్కడి సాక్ష్యాలతో సరిపోలుస్తారు. నేరస్తులను పట్టుకోవడం సులువవుతుందని అధికారులు చెబుతున్నారు... ఈ కొత్త టెక్నాలజీని నిర్మల్ జిల్లాలోని 12 ఠాణాల్లో అమలు చేయనున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. దీనికోసం సంబంధిత పరికరాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్త టెక్నాలజీతో నేరస్తులను గుర్తించడం సులభంగా మారుతుంది. పోలీస్ అధికారులకు సాంకేతిక ఇబ్బందులు కూడా తొలగిపోతాయన్నారు.. నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం అంబిస్ కీలకపాత్ర. మొత్తంగా నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం వంటి అంశాలలో అంబిస్టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతోందనేది వాస్తవం

## గౌరీకుండ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్

(మొదటి పేజీ తరువాయి)

స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. **హెలి కాప్టర్‌లోని ప్రయాణీకులు:** రాజ్‌వీర్ (పైలట్), విక్రమ్ రావత్, వినోద్, తృష్టి సింగ్, రాజ్‌కుమా, శ్రద్ధ, రాశి(10 ఏళ్ల బాలిక).**సీఎం ధామి ట్వీట్..** హెలికాప్టర్ ప్రమాదంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ స్పందించారు. రుద్రప్రయాగ జిల్లాలో హెలికాప్టర్ ప్రమాదం గురించి చాలా విచారకరమైన వార్తలు అందాయి. ఎస్డీఆర్ఎఫ్, స్థానిక పరిపాలన, ఇతర రెస్క్యూ బృందాలు సహాయ, రెస్క్యూ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యాయి. ప్రయాణీకులందరి భద్రత కోసం నేను బాబా కేదార్ ను ప్రార్థిస్తున్నాను అని ట్విటర్ వేదికగా పేర్కొన్నారు.ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి అథారిటీ చెప్పిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 5:20 గంటల ప్రాంతంలో శ్రీ కేదార్‌నాథ్ ధామ్ నుండి గుప్త్ కాశి వెళ్తున్న హెలికాప్టర్ గౌరికుండ్ సమీపంలో కూలిపోయినట్లు సమాచారం. పైలట్ (ఐదుగురు పెద్దలు, ఒక పిల్లవాడు) సహా ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. హెలికాప్టర్‌లోని ప్రయాణికులు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందినవారు. సంఘటన స్థలంకు ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లాయని తెలిపారు.

## తవ్వకాలు జరుపుతుండగా భారీ ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించిన 6 ఇళ్లు అకస్మాత్తుగా కూలిపోయాయి. ఈ ఇళ్లు కచ్చా దిబ్బపై నిర్మించారు. ఇళ్లు కూలిపోతున్న శబ్దం విని, సమీపంలో నివసిస్తున్న ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు వచ్చారు.స్థానికుల సమాచారం ప్రకారం, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో 6 ఇళ్ళు అకస్మాత్తుగా కూలిపోయాయి. ఇప్పటివరకు ముగ్గురు మరణించారు. నలుగురిని శిథిలాల నుండి బయటకు తీశారు. మరో 10-12 మంది ఇంకా శిథిలాల కింద సమాధి అయ్యి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, అధికారులు, అగ్నిమాపక దళం బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతులను తోటారామ్ (38), ఇద్దరు సోదరీమణులు యశోద (6), కావ్య (3) గా గుర్తించారు.కూలిపోయిన 6 ఇళ్ళు కూడా ఒక మట్టి దిబ్బపై నిర్మించినట్లు సమాచారం. ఇక్కడ జేసీబీ సహాయంతో ఖాళీ స్థలంలో తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు చెప్పారు. అప్పుడు అకస్మాత్తుగా మట్టి కూలిపోయి, ఒక్కొక్కటిగా ఇళ్ళు శిథిలాలుగా మారాయి. ఈ సంఘటన జరిగినప్పుడు భూకంపం వచ్చినట్లు అనిపించిందని స్థానికులు తెలిపారు. ఇళ్లలోని జనం బయటకు పారిపోయే అవకాశం కూడా లభించలేదు. పోలీసులు ప్రజలను ప్రశ్నిస్తూ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న విద్యా రంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు.రాష్ట్రంలో మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామని, విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌కో శాఖలోని సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు తెలిపారు. నిధులు వెంటనే విడుదల చేస్తామని, ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరంవిక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో చదువుకుంటున్న అనాధ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

- ప్రభాకర్, ప్రణీత్‌లను ఒకేసారి విచారణ




**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచింది సిట్. నాకేం తెలీదని ప్రభాకర్ రావు అంటుంటే ప్రభాకర్ రావు చెప్పిందే తాను చేశానని ప్రణీత్ రావు అంటున్నాడు !! దీంతో ఇద్దరినీ కలిపి వాచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు. అలా ఐతే కానీ.. అసలు బండారం బయటపడేలా లేదు. ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్తుంటే ప్రభాకర్ రావు మాత్రం తెలీదు గుర్తులేదు.. మరిచిపోయా అంటూ సిట్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడట !ఫోన్ ట్యాపింగ్ కీలక నిందితుడు.. ప్రభాకర్ రావు అమెరికా నుంచి తిరిగిరావడంతో కేసు కొలక్కి వస్తుందని భావించారు. కానీ.. ప్రభాకర్ రావు కథ మొదటికి తెచ్చారు. ఇప్పటికే ఈ కేసులో ఉన్న నిందితులంతా ప్రభాకర్ రావు పేరు చెప్పారు. తన డైరెక్షన్‌లోనే ట్యాపింగ్‌కి పాల్పడ్డామని ఆధారాలు కూడా పోలీసులకు సమర్పించారు. కానీ.. ప్రభాకర్ రావు మాత్రం తనకేం తెలీదని.. శాఖాపరమైన ఆదేశాలు మాత్రమే ఇచ్చానని చెప్తున్నాడు. అదీకాకుండా ఉల్టా సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు. నాపై ఉన్నతాధికారులను కూడా ఈ కేసులో ఎందుకు చేర్చలేదని సిట్ అధికారులనే ప్రశ్నిస్తున్నాడు.దీంతో సిట్ అధికారులు ఈసారి పక్కాగా ప్లాన్ చేశారు. రెండుసార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ ఈసారి అనూహ్యంగా ప్రణీత్‌రావును మరోసారి విచారించింది. ప్రభాకర్ రావు ఎలాంటి ఆదేశాలు ఇచ్చాడు అనే వివరాలపై మరోసారి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. మరుసటి రోజే అంటే ఈరోజు ప్రభాకర్ రావును మరోసారి విచారణకు పిలిచారు సిట్ అధికారులు. ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ప్రభాకర్ రావు ముందుంచి విచారణ స్టార్ట్ చేశారు. మధ్యాహ్నం తర్వాత ప్రణీత్ రావును కూడా సిట్ కార్యాలయానికి పిలిచి ఇద్దరినీ ఒకేసారి విచారించాలని భావిస్తున్నారు సిట్ అధికారులు.రెండోసారి విచారణకు ప్రభాకర్ రావును పిలిచిన సిట్ అధికారులు తన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, మ్యాక్ బుక్ లను తీసుకురావాలని సూచించారు సిట్ అధికారులు. దీంతో తాను వాడిన రెండు మొబైల్ ఫోన్లను సిట్‌కు అందజేశారు ప్రభాకర్ రావు. ఆ మొబైల్స్ నుంచి ఏవైనా ఆధారాలు సేకరిస్తే.. వాటిని కూడా ముందుంచి ప్రభాకర్ రావును విచారించనుంది సిట్.



## తెలంగాణలో ఐదురోజులు వానలే వానలు..!

**హైదరాబాద్ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో ఈ నెల 19 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. దక్షిణ బంగ్లాదేశ్‌ను ఆనుకొని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంపైనున్న ఆవర్తనం ప్రస్తుతం పరిసర ప్రాంతాలు, సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. ఉత్తరకోస్తాంధ్ర, పశ్చిమ బంగాళాఖాతంపై సముద్రమట్టానికి 5.8 కిలోమీట్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని.. ఈ ఆవర్తనం ఉత్తర బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనంలో కలిసిపోయిందని పేర్కొంది. తూర్పు మధ్యప్రదేశ్ నుంచి బంగ్లాదేశ్ వరకు ఛత్తీస్‌గఢ్, జార?ండ్, గంగానది మీదుగా ఓ ద్రోణి.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. మరాఠ్వాడ, పరిసర ప్రాంతాల మీదుగానున్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. మంగళశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్‌తో పాటు నల్గొండ, సిద్దిపేట, భువనగిరిలో వర్షాలు కొనసాగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురిశాయి. అత్యధికంగా ములుగు జిల్లా వెంకటాపూర్ 7 సెంటీమీటర్లు, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 6.8 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి



**అమరావతి, 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో గోడ కూలిన ఘటనలో ఇద్దరు కూలిలు మృతి చెందారు. విజయనగరం జిల్లా చిన్నారావు, ఎర్రిబాబు అనే ఇద్దరు కూలిలు గోడను కూల్చివేస్తుండగా ప్రమాదవశాత్తు వారి మీద పడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని మృతదేహాలను వెలికితీయించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

# యాదవులు సామాజిక ఆర్థిక, రాజకీయంగా బలోపేతం కావాలి.!

**• యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్**



**భూపాలపల్లి, జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** భూపాల పల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్యయాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య యాదవ్ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు ఈ ప్రభుత్వం సరియైన గౌరవాన్నీ కల్పించక (మంత్రి పదవి, పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులు) ఇవ్వక పోవడం బాధాకరమని సాంబయ్య యాదవ్ అన్నారు. యాదవులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటువేసి గెలిపించారు. యాదవ ఫెడరేషన్ కు నిధులు కేటాయించక పోవడంతో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుక బడి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని సాంబయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులపై సవతి తల్లి ప్రేమను కనబరచక ఫెడరేషన్ కు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు కల్పించాలని సాంబయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభయాదవ మేధావుల ఫోరం నాయకులు దోర్నాల రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దేవనబోయిన కుమార్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లే వేన శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షులు బత్తుల శ్రీధర్ యాదవ్, నియోజక వర్గం అధ్యక్షులు సూర వేన ఐలయ్య యాదవ్, సూర వేన రవి యాదవ్, గూడూరు గట్టయ్య యాదవ్, పరుష అరుణ్ యాదవ్, కాత్రే వుల దుర్గా ప్రసాద్ యాదవ్, పరు ష పర్వతాలు, బాబు, ఓదెలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టిడబ్ల్యూజేఎఫ్

**• ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు**

**• ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

**• అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్**



**హనుమకొండ జిల్లా ,జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యుజేఎఫ్ అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శులు మామిడి సోమయ్య బి బసవ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోనే గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలు జరిగింది. ఈ సభకు హనుమకొండ టీ డబ్ల్యూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మిగతా రెండు యూనియన్ల కన్నా మా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు యూనియన్ నాయకులు మా యూనియన్ బలపడుతుందని ఈర్షతో మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఆ రెండు యూనియన్ల గత ప్రభుత్వానికి వంతపడితే ప్రస్తుత ప్రభుత్వానికి మరొక యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాలోని టీ డబ్బులు జేఫ్ యూనియన్ బలోపాతం చేస్తున్న జిల్లా నాయకులకు అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని





ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి డబ్బులు జేయఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు టీ.వీ.రాజు,కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్య క్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మండ రాజేష్,ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులు కొంద్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మారుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం. ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజు ఏకగ్రీవంగా నియమించారు. దీనితోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోల మారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడె ల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరపత్ర ఆవిష్కరణ

**• 2025 జూన్ 29 30 తేదీలలో వరంగల్లో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి**



**హైదరాబాద్, జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు అవుతుంది రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం నడిపారు. ఈ క్రమంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారు. వ్యక్తులుగా శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం పోరాటం నడిపింది. తొలి దశ పోరాటంలో ఉద్యోగులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 360 మంది విద్యార్థులు పోలీసు కాల్పులు మరణించారు ఆ తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారు. ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్ 1997 మార్చి. సూర్యాపేట డిక్లరేషన్ 1997. వరంగల్ డిక్లరేషన్ 1997 డిసెంబర్లో తెలంగాణ సమాజంలో కదలికను తీసుకొచ్చారు మేధావులు ఒకవైపు కవులు కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేశారు. ఇలాంటి క్లిష్ట సందర్భాలలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9 న గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని లక్ష్యంతో తన కార్యాచరణ రూపొందించుకుంది. గద్దర్ ,ఆకుల భూమయ్య ,మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీల పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కుల అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించింది. కెసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజి లేకుండా సంస్థ పోరాడింది .ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీ పీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది. తిరిగి సంస్థ తన బలాన్ని కూడా కొట్టుకొని ప్రజల్లో పనిచేస్తుంది ఈ క్రమంలో మహాసభలు జరుపుకోవాలని పునురకుంటూ. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తుంది హక్కులు అడుగుతున్న ప్రజల మీద తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తుంది కార్పొరేటర్ రంగం ప్రయోజనాల కోసం మధ్యభాగంలో ఆదివాసి ప్రజలను ఎన్కౌంటర్లు చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ నెరవేరుస్తుంది ప్రజల భూములను ఆక్రమించి నిరాశ్రయులను చేస్తుంది. పర్యావరణాన్ని దెబ్బతీసే విధానాలను రుపొందిస్తుంది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక హక్కులు అడుగుతున్నా రైతులను ఉద్యోగులను నిరుద్యోగులను జైలు పాలు చేస్తు, బెదిరింపులకు గురిచేస్తుంది .మనం అందరం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది. గనుక జూన్ 29,30 న వరంగల్ లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలు విడుదల చేయ డం జరిగింది.ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాంబాబు . ఓయూ రీసెర్చ్ కలర్ ఆజాద్ , తెలంగాణ ప్రజా ఫ్రంట్ హైదరాబాద్ జిల్లా అధ్య క్షులు ముత్తన్న .ప్రధాన కార్యదర్శి కొల్లూరు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పల సోమయ్య. ఏం రాజు. ఆంజనేయులు పాల్గొన్నారు.



## కెటిఆర్‌కు నోటీసులు పంపించడం దుర్మార్గమైన చర్య: తాత గణేష్

**బయ్యారం,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకు ప్రశ్నిస్తున్నందుకే బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ కు ఎసిబి నోటీసులు జారీ చేపిస్తున్నారని ఇది దుర్మార్ధమైన చర్య అని బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుంచి పంపిన 44 కోట్లు సంస్థ అకౌంట్లోనే ఉన్నాయని కేటీఆర్ స్పష్టం చేసిన ప్పటికీ వాటిని వెనక్కి తెప్పించడం చేతకాని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్ కు నోటీసులు పంపారని విమ ర్శించారు. హైదరాబాద్ నగరానికి,తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములా ఈ రేస్ ను అర్ధాంతరంగా రాజకీయ దురు ద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజా ధనా న్ని వెనకి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పక్కనపె ట్టారని మండిపడ్డారు.నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీ యంగా వాడుకునేందుకుకుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

## పేదల పక్షాన పోరాడిన శ్రీను ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలుస్తారు

**- బొమ్మగాని ప్రభాకర్ గీతా పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు**






**కురవి,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదల పక్షాన పోరాడే శ్రీను లాంటి కమ్యూనిస్టులు భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలుస్తారనీ గీతా పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు .రాజో లు గ్రామంలో పోగుల శ్రీనివాస్ గౌడ్ సంతాపసభ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అధ్యక్షన జరగగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ , దొరలు చెట్లు నరికి వేత పై, ఆగ్రాజు కి వ్యతిరేకంగ, చెట్టు పై నుండి పడిపోయిన గౌడల పక్షాన వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు జరిపిన గొప్ప నాయకుడు శ్రీనివాస్ అని కొనియాడారు.ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి, తమ్మేర విశ్వేశ్వర్ రావు, కట్టెబోయిన శ్రీనివాస్, తోట బిక్షపతి, నెల్లూరు నాగేశ్వరరావు, కర్ణం రాజన్న, సాయిల్ గౌడ్, నాగభూషణం గౌడ్ ,వరిపెల్లి వెంకన్న మామిళ్ల సాంబ లక్ష్మి, పెరుగు కుమార్, పాండురంగచారి, అశోక్ స్టాలిన్ ,చింతకుంట్ల వెంకన్న, బసవ కొమరయ్య, తురక రమేష్, పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్**

**యాదాద్రి జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వగృ హంలో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే సారు. వారి వెంటా ఆలేరు కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం భట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజ్

**హనుమకొండ, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ నందు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా.., వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఆలింగనం చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.

## రైతులకు రైతు భరోసా నిధుల విడుదల వీడియో కాన్ఫరెన్స్



**ఖానాపూరం,జూన్ 15(పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చే, మూడవ దఫాలో భాగంగా, రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము, వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం,వానాకాలం 2025 –రైతు భరోసా నిధుల విడుదల మరియు రైతు ఖాతాల్లో ఆన్లైన్లో జమ చేయుట పైన, రైతులను ఉద్దేశించి ప్రసంగము నిర్వహించబోవుచున్నారు. ఖానాపూర్ మండలంలో అశోక్ నగర్ మరియు బుధరావుపేట రైతు వేదికల్లో ఇటీవల నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ప్రభుత్వం అందించడం జరిగింది. ఈ రెండు నూతన వీడియో కాన్ఫరెన్స్ ఉన్నటువంటి రైతు వేదికలతో పాటు, పాత వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఉన్నటువంటి, ఖానాపూర్ రైతు వేదికలో కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించవచ్చును. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సమస్త రైతు సోదరులు ఆయా క్లస్టర్ల రైతు వేదికలలో,అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరనైనది. మండలం వ్యవసాయం అధికారి శ్రీనివాస్ తెలిపారు.

## కార్యకర్తలతో మమేకమయ్యే మాజీ ఎమ్మెల్యే చంటి

**- ఎప్పుడూ ఆపన్న హస్తం అందించే మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**- అనారోగ్య కారణంగా హాస్పిటల్ ఉన్న వ్యక్తిని పరామర్శిన మాజీ ఎమ్మెల్యే చంటి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పోతులబోగూడ గ్రామనికి చెందిన చంటి శ్రీకాంత్ నిన్న దురదృష్టవశాత్తు కరెంట్ షాక్ తగిలి భుజం ఎముక విరగడంతో సంగారెడ్డి హోప్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పార్టీ నాయకులు ఎలాంటి ఆపదలో ఉన్నా నేను ఎల్లప్పుడూ తోడుంటాను అని ఆయన తెలిపారు.





## హైస్కూల్ గ్రౌండ్‌లో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సమావేశం: సమస్యల పరిష్కారానికి డిమాండ్

**హుజురాబాద్,జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్‌లో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఆది వారం గోస్కుల ముత్యం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు.**ప్రధాన డిమాండ్లు:** బకాయిల చెల్లింపు: 2022 నుండి రావాల్సిన లీవ్‌లకు సంబంధించిన బకాయిలు, అలాగే 2017 పే స్కేల్ ఏరియర్స్ ఇప్పటివరకు అందలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే ఈ బకాయిలను చెల్లించాలని కార్మికులందరూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.ఐహెచ్ఆర్ పింఛన్ సమస్య: అయ్యర్ పింఛన్ కోసం డబ్బులు కట్టిన వారికి ఇప్పటివరకు సక్రమంగా పింఛన్లు అందడం లేదని, కొందరు పింఛన్ తీసుకోకుండానే మరణిస్తున్నారని సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమస్యపై ఎండి వెంటనే చొరవ తీసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య సేవలు: వృద్ధులైన కార్మికులకు చేదోడు వాదోడుగా ఉండాలని, అనారోగ్యానికి గురైన వారికి తక్షణమే వైద్యం అందించాలని, ఆర్టీసీ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. **ప్రభుత్వ సంక్షేమ పథకాలు:** ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ లేనందున, వారికి ఆసరా పెన్షన్లు మరియు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాలని సమావేశంలో తీర్మానించారు.**నూతన కార్యవర్గం ఎన్నిక:** వచ్చే నెల జూలై 20వ తేదీన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఈ సమావేశంలో సభ్యులందరూ తీర్మానించారు. హుజురాబాద్ డివిజన్ ఏరియాకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులందరూ జూలై 20, 2025న హుజురాబాద్‌లో జరిగే నూతన కమిటీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని, కమిటీని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోస్కుల ముత్యంరాజుతో పాటు, ఉపాధ్యక్షులు రంగు పండరి, కోశాధికారి మరియు సభ్యులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ఈ. వెంకట్రాం, నరసయ్య, రావుల రఘుపతి, బత్తిని సంజీవ్, నారాయణ, అపరాధ శీను, అపరాధ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

**• మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు**



**బయ్యారం,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్ నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, వ్యవసాయ అధికారుల సలహాల సూచనల మేరకు రైతులు మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కాంగ్రెస్ నాయకులు, బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియే షన్ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.విత్తన బస్తాపై, ప్యాకెట్లపై గడువు తేదీ,రకం పేరు,లాట్ నెంబర్లు చూసుకోవాలన్నారు.కొనుగోలు బిల్లుతో పాటు విత్తన రకం,గడువుతేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని తెలిపారు. విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డీలర్లు చెప్పే ఆఫర్లు, మాయ మాటలను నమ్మి మోసపోవద్దని,విత్తనాలు పెట్టిన తరువాత కూడా రసీదులు,ఖాళీ ప్యాకెట్లు భద్రపరుచుకోవాలన్నారు.

## రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్




**ఖానాపూరం, జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలం లోని బుధరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో వెంకట రామ నరసయ్య టీచర్ మరియు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ లు ప్రారంభించారు . ఈ మెడికల్ క్యాంపులో ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షతోపాటు ఈసీజీ బొక్కల అరుగుదల సంబంధించిన టెస్టులు జనరల్ చెకప్ చేయడం జరిగింది . ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకి ఇలాంటి మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు ఈ కార్యక్రమానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందికి, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ వారికి,బుధరావుపేట ప్రజలకి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ యూసఫ్ అలీ, ఫాతిమా, చాంద్ పాషా పాఠశాల సిబ్బంది బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నగరంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




**కరీంనగర్,జూన్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కు ప్రజల యొక్క అవసరాలు పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిపక్ష నాయకులుగా పాదయాత్ర చేసి ఆనాడు ప్రజల గుండెల్లో నిలిచి పోయారని ప్రజల యొక్క ఆకాంక్ష లు తెలిసిన నాయకుడు భట్టివిక్రమార్క అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎండి రాజుద్దీన్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, దండి రవీందర్,దన్నాసింగ్,షభానా మహమ్మద్,ఊరడిలత,ముల్కల కవిత,తిరుమల,కీర్తి కుమార్,కిషన్,బషీర్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన సుడా చైర్మన్...





**కరీంనగర్,జూన్15(పీసీడబ్ల్యూ న్యూస్):** పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని వెళ్తున్న క్రమంలో బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న శ్రీనుబాబు కు పిసిసి లో స్థానం కల్పించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కాంపెల్లి కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్,దన్న సింగ్,సిరాజ్, ఖమ్రుద్దీన్, జూపాక సుదర్శన్, మేరజ్,ఇమామ్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, హసీనా,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల ప్రయాణం...

- **ఆపరేషన్ సింధూర్ తో దేశ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించిన మోడీ..**
- **దేశానికి విశ్వఖ్యాతి.. గ్లోబల్ లీడర్ గా ప్రధాని మోడీకి గుర్తింపు..**
- **బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్...**



**గన్నేరువరం,జూన్15(పిసిడబ్ల్యు న్యూస్):** 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం, 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం–సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున గన్నేరువరం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ తో, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.



# నీట్ ఫలితాల్లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రభంజనం

- జాతీయ స్థాయిలో 307వ ర్యాంకు
- ఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు
- మీడియా సమావేశంలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణి కుమార్



**ఖమ్మం, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** జాతీయస్థాయిలో ఎన్.టి.ఎ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణి కుమార్ అన్నారు. ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఆదివారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణికుమార్ లు మాట్లాడుతూ.. శనివారం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో తమ విద్యార్థిని తూము వెన్నెల 626 మార్కులతో జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచి "డాక్టర్స్ మెడికల్ అకాడమి" కీర్తి పథాకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో రిషిక శర్మ 588 మార్కులతోను, ప్రియాంక ఎస్.టి కేటగిరీలో ఆల్ ఇండియా 171 ర్యాంక్ సాధించిందన్నారు. మా డాక్టర్స్ మెడికల్ అకాడమి ద్వారా అత్యుత్తమ మార్కులు సాధించిన వారిలో 500 మార్కులపైన 6 గురు, 450 పైన 21 మంది, 400 మార్కుల పైన 62 మంది, మొత్తంగా 122 మందికి పైగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ అన్నారు. 2024 లో 108 గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీట్లు, 2023 లో 95, 2022 లో 75 మందికి ఎంబీబీఎస్ సీట్లు తెచ్చి రాష్ట్రం మొత్తంలో ఎంబిబిఎస్ సీట్ల కి కేరాఫ్ అడ్రస్ గా డాక్టర్స్ మెడికల్ అకాడమీ నిలిచిందన్నారు. తమ సంస్థ ప్రారంభించిన దగ్గర నుండి ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యతో పోటీపడుతూ ఖమ్మం కేంద్రంగా వేలాది మంది విద్యార్థినులను వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్, ప్రతి విద్యార్థినిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి అత్యుత్తమ ర్యాంక్లు సాధించగలిగామన్నారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులను వారు అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని ఫలితాలు సాధించి డాక్టర్ కావాలన్న విద్యార్థినుల కలలను నిజం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ర్యాంక్ సాధించిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు.

# విజయవంతంగా జరిగిన టియుసిఐ మంచిర్యాల జిల్లా ప్రథమ మహాసభ...

- కార్మిక వర్గమంతా ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యం కావాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నందిరామయ్య
- టియుసిఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్








**మంచిర్యాల,జూన్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం రోజున హెచ్ బి గెస్ట్ హౌస్ మంచిర్యాల లో టి యు సి ఐ మంచిర్యాల జిల్లా ప్రథమ మహాసభ జరిగింది ముందుగా టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ జెండావిష్కరణ చేయగా సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నంది రామయ్య ప్రారంభ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది ముఖ్య వక్తలుగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు తోకల రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, మంచిర్యాల హమాలీ సంఘం అధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్, కార్యదర్శి బి రామచందర్, కార్మికుల ఐక్యవేదిక ఈదునూరి రమేష్, మాచర్ల సదానందం నరెడ్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే విధానాల వ్యతిరేకంగా పోరాడాలని ఈ మాసభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని ఈ సభలకు తెలంగాణలో సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని దేశంలో సంఘటిత అసంఘటిత రంగం హక్కులను హరించకపోతున్న తరుణంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని వారి తరపున టి యు సి ఐ పోరాడుతుందని కనీస వేతనాల చెల్లింపు చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించవలసిన ప్రభుత్వాలు 12 సంవత్సరాలు నుంచి కనీస వేతనాలను జీవోలను విడుదల చేయకపోవడం దారుణమైన విషయమని వారు ఆరోపించారు, కనీస పెన్షన్ 9000 రూపాయలు నిర్ణయించాలని, జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు కోరారు జులై 22న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ఆహ్వానసంగా అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని వారు తెలిపారు కావున జూన్ 21 22 తేదీల్లో నిజామాబాదులో జరిగే రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టి యు సి ఐ, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, మోర ప్రభాకర్, పోట్టాల మల్లేష్, సద్గుల దేవయ్య, ముంజంపల్లి సది, ఎండి సాదిక్, సిహెచ్ మల్లేష్, ఆకుల భూమయ్య, బాబురావు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం కౌన్సిలర్లు గెలిస్తే నిత్యం ప్రజా సేవలో పరితపిస్తారు

- ప్రజాసేవ చేసినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుంది..ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి
- స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యత ఉంటుంది
- జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి మున్సిపల్ కౌన్సిల్లలో అధిక సంఖ్యలో ఎంఐఎంను గెలిపించాలి
- ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



**జగిత్యాల జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లను ఎక్కువ సంఖ్యలో గెలిపిస్తే నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారం కోసం పరితపిస్తారని, ఇతర పార్టీల నాయకుల్లో, ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లకు ప్రజాసేవతో పాటు చాలా అంశాలలో ఎంతో వ్యత్యాసం ఉంటుందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో ఖిలాగడ్డ ముస్లిం ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమం, ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్, సుమేరొద్దీన్ ఆజాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గులాం అహ్మద్ పలు అంశాలపై వ్యాఖ్యలు చేశారు. ప్రజాసేవ చేసినప్పుడే ప్రజల్లో ప్రజాప్రతితులకైన నాయకుల కైనా తగిన విధంగా గుర్తింపు వస్తుందని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఓటు ప్రజలను అడిగే హక్కు వస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ లను కలుపుకొని అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేస్తామని ప్రకటించారు. కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ తరఫున ముస్లిం, దళిత కాలనీలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగాయన్నారు. పదవీకాలం ముగిసిన తర్వాత సైతం ఈఆరు నెలల కాలంలో వేలాదిమందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇప్పించడంలో ఎంఐఎం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. కరీంనగర్ మాదిరిగా జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, మున్సిపల్ కౌన్సిల్లో 8 నుంచి 10 మంది ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లను గెలిపిస్తే ఆయా వార్డులను అభివృద్ధి చేస్తూ దళిత ముస్లిం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. దళిత, ముస్లిం వాడల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అలుపెరగకుండా అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఎనిమిది నుంచి పది డివిజన్లో ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు గెలిస్తే మొదటగా చైర్మన్ కోసం పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు లేనిపక్షంలో వైస్ చైర్మన్ కచ్చితంగా ఎంఐఎం పార్టీకి దక్కుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే, మున్సిపల్, గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, అసెంబ్లీ లలో తమ అభిమాన పార్టీ నాయకులు ప్రతినిధులుగా ఉండాలని, వారు గెలిచి కౌన్సిలర్లుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులుగా ఎమ్మెల్యేలుగా ఉంటేనే, ఎలాంటి సమస్యలైనా పరిష్కారం చేసుకొని కలలను సాకారం చేసుకోవచ్చన్నారు. ఎందుకోసం ఎంఐఎం పార్టీ సైనికులు నిత్యం ప్రజల్లో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేసినప్పుడే ఇదంతా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యునూస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు రఫీ, ప్రధాన కార్యదర్శి వాజిద్, కౌన్సిలర్ రజియుద్దీన్, నాయకులు సుమేరోద్దీన్ ఆజాద్ నౌమాన్, హాఫీజ్ ఖురేషి, అబ్దుల్ రహీం, రెహన్, నవీద్, తౌసీఫ్, హసీబ్, యాసర్, ఆమెర్ పాల్గొన్నారు.





# ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టు పార్టీపైన చేస్తున్న దాడులను ఆపివేయాలి

**నర్సంపేట, జూన్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంసీపిఐయు ఆఫీసులో వామపక్ష పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టు పార్టీపైన చేస్తున్న దాడులను ఆపివేయాలని, ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను దాడులను ఆపాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని, మద్యభారతంలో జరుగుతున్న ఆదివాసీలపై అత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం,ఉద్దేశించి ప్రసంగించిన వామపక్ష పార్టీల నాయకులు న్యూ డెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్న అప్పారావు, గంగుల దయాకర్ , రాచర్ల బాలరాజు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి, భారత్ బచావో జిల్లా నాయకులు ప్రవీణ్, సిపిఎం జిల్లా నాయకులు సిపిఐ ఎం ఎల్ జిల్లా నాయకులు బైరబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరనాత చర్చికి 80 గజాలు, నాయి బ్రాహ్మణ సంఘానికి, కొమరం భీమ్ కాలనీలో 150 గజాల స్థలాలను కేటాయిస్తూ ఆయా సంఘాల అధ్యక్షులకు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు వీటిని అందజేసినట్టు తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల బాధ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమెల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ప్రభుత్వ ప్లీడర్ ప్రభు, రాగం దేవేందర్ యాదవ్, లచ్చిరామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, నాగరాజు, శ్రీకాంత్, ఆయా సంఘాల ప్రతినిధులు,పాల్గొన్నారు.



# నేటి నుండి రైతన్నతో ముఖ్యమంత్రి ముఖాముఖి...

**• జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ కలెక్టరేట్, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూములపై ఆయా మండలాలలో రైతన్నతో సీఎం రేవంత్ రెడ్డి ఇష్ట గోష్టి కార్యక్రమం ఆయా మండలాల్లో ఉన్న రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ప్రధానంగా మహబూబాబాద్ జిల్లా లో ఉన్న షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజనేతర భూముల విషయంలో ఉన్న భూములకు భూమి హక్కు కావాలని ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో సాదా బైనమాలపై హైకోర్టులో కేసు ఉన్న నేపథ్యంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన నేపథ్యంలో రైతన్నతో సీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ఏడి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గల మొత్తం 82 రైతు వేదికలలో 52 రైతు వేదికలకు మూడు దశలలో (మొదటి దశలో 2, రెండవ దశలో 14 , మూడో దశలో 36 )వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మూడో దశలో ఏర్పాటు చేయబడ్డ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్




యూనిట్ల ద్వారా రైతులతో ముచ్చటిస్తారు. ఈ కార్యక్రమం 16.06.2025 నాడు సాయంత్రం 3 గంటలకు మహబూబాబాద్ జిల్లాలోని 52 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు గల రైతువేదికలలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడుతున్నదని, అధిక సంఖ్యలో రైతు సోదరులు పాల్గొనవలసిందిగా కోరారు. **ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడే రైతు వేదికల వివరాలు:** మహబూబాబాద్ మండలంలో మహబూబాబాద్ రైతు వేదిక , జంగిలికొండ రైతు వేదిక, మల్యాల రైతు వేదిక కేసముద్రం మండలంలో కేసముద్రం, పెనుగొండ, ఉప్పరపల్లి రైతు వేదికలు బయ్యారం మండలంలో బయ్యారం ,కొత్తపేట, రామచంద్రపురం రైతు వేదికలు గంగారం మండలంలో గంగారం , కోమట్ల గూడెం , మర్రిగూడెం రైతు వేదికలు గార్ల మండలంలో గార్ల ,ముల్కనూరు, పోచారం రైతువేదికలు గూడూరు మండలంలో భూపతి పేట ,బొద్దుగొండ , గూడూరు రైతువేదికలలో కొత్తగూడ మండలంలో కొత్తగూడ, పొగళ్లపల్లి , బత్తులపల్లి రైతువేదికల్లో నెల్లికుదురు మండలంలో నెల్లికుదురు , ఆలేరు , మునగల వీడు రైతువేదికలలో ఇనుగుర్తి మండలంలో ఇనుగుర్తి , చిన్న ముప్పారం రైతువేదికలలోమరిపెడ మండలంలో గిరిపురం, చిల్లంచర్ల , ధర్మారం రైతు వేదికలలోతొర్రూరు మండలంలో తొర్రూర్, మాటేడు, నాంచారిమాధుర్ రైతువేదికలలోడోర్నకల్ మండలంలో డోర్నకల్ , గొల్ల చర్ల , చిలుకోడు రైతు వేదికలలోసిరోలు మండలంలో మన్నెగూడెం , కాంపల్లి , తాళ్ల సంకిస రైతువేదికలలో కురవి మండలంలో కురవి , బలపాల , గుండ్రాతిమడుగు రైతు వేదికలు దంతాలపల్లిలో దంతాలపల్లి , కుమ్మరి కుంట్ల , పెద్ద ముప్పారం రైతు వేదికలుచిన్నగూడూరు మండలంలో ఉగ్గంపల్లి , జయ్యారం రైతు వేదికలుపెద్ద వంగర మండలంలో పెద్దవంగర ,ఔతాపురం , చిట్యాల రైతు వేదికలునరసింహుల పేట మండలంలో నర్సింహులపేట్ పెద్దనాగారం కౌసల్యదీవి పల్లి రైతు వేదికలు





## ఫాదర్స్ డే సందర్భంగా ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆదివారం ఫాదర్స్ డేను పురస్కరించుకుని,సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ మాదిరి జైపాల్ ముదిరాజ్ తో కలిసి ఎమ్‌డిఆర్‌ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తమ స్వగృహంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తండ్రుల స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలన్న సంకల్పానికి ప్రతిబింబంగా నిలిచింది. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తండ్రులు కేవలం కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికీ మార్గదర్శకులుగా నిలుస్తారు. వారి సేవా భావాన్ని గుర్తుచేసుకుంటూ, మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా వారిపట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే అవకాశం దొరికింది అని తెలిపారు. అదే విధంగా, ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ తరఫున రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.



## గండిగూడెం గ్రామంలో కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలు

**• ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గండిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేశ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ షాలిన్ కుంగ్ ఫు, కరాటే లయన్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సమక్షంలో మొదటి బ్లాక్ బెల్ట్ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులు కుంగ్ ఫు, కరాటేలో వివిధ స్వీయ రక్షణ ప్రదర్శనలు నిర్వహించి, తమ నైపుణ్యాన్ని చూపించారు. కాట శ్రీనివాస్ గౌడ్ విద్యార్థుల ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించి, వారిని ప్రత్యేకంగా అభినందించారు. బ్లాక్ బెల్ట్ విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణలు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి తోడ్పడతాయి. ప్రత్యేకంగా బాలికలకు స్వీయ రక్షణలో ఇది ఎంతో అవసరం. తమను తాము కాపాడుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ శక్తిని, ధైర్యాన్ని అందిస్తుంది. ప్రతి విద్యార్థి ఇలా ప్రావీణ్యం సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని ఆయన తెలిపారు. అందరికి అభినందనలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి గ్రామ స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**• పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో గల మహిధర లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన క్లబ్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోచారం గ్రామ పరిధిలో 700 గృహాలతో అత్యాధునిక వసతులతో గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. కాలనీకి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలన్న కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మంచినీరు అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ సమీపంలో గల డంపింగ్ యార్డ్ తరలించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహీధర ప్రాజెక్ట్స్ సీఎండి ప్రశాంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, ముత్తంగి పిఏసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు స్వాతి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు పూల గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా.పిల్లుట్ల స్వామి

**• రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు బొమ్మల మైసయ్య**
**• రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు • మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్**

**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా తన నివాసంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినతెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, అనంతరం భట్టి విక్రమార్క తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీనవర్గాల దళిత బహుజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కర్షకులకు రైతు కూలీలకు రైతులకు పేద ప్రజలకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీని చేయించాలని, రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే, స్వర్గీయులు



కాక గడ్డం వెంకటస్వామి, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహాలను ఏర్పాటు చేసి వారి పోరాటాలు వారి కృషి ఫలితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలలో ప్రచురణ చేయాలని తద్వారా వారి కీర్తి ప్రతిష్టలు సమాజానికి పరిచయం చేయడం కోసం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కులాల యువతి యువకుల పై జరుగుతున్న అగైత్యాలను అక్రమాలను అంతమొందించడానికి చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని, దళితులకు రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలను సక్రమంగా కొనసాగించే విధంగా ప్రభుత్వపరమైన నిధులను కేటాయిస్తూ బడుగు బలహీనవర్గాల పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఆర్థిక సామాజిక పరీక్షలు మెరుగుపడే విధంగా అత్యున్నత సాయికి ఎదగడం కోసం ప్రత్యేక ప్రణాళిక సంసిద్ధం చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా మాలల



హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్యతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఎస్ఆర్‌కె ఆటోమోటివ్స్ ఎజ్డీ నూతన బైక్ షోరూం ప్రారంభోత్సవం

**• ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్, నేషనల్ హైవే 65 వద్ద బి హెచ్ ఈ ఎల్ మంజీర త్రాగునీరు ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ కె ఆటోమోటివ్స్ ఎజ్డీ బైక్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపారంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. యజమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వ్యాపారం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, యజమానులకు మంచి శ్రేయస్సు కలగాలని ఆయన భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.



# మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**● కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్.. ● తన జన్మదిన సందర్భంగా ఉదారతను చాటిన ఎం.ఏ మతీన్ ● 400 మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ...**





**కరీంనగర్ టౌన్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో తరచూ ఏదో ఒక సందర్భంలో కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవ చేస్తున్న మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం నగరంలోని శాస్త్రిరోడ్ లో మథిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ జన్మదినం సందర్భంగా 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్ళ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. నగరంలోని 46వ డివిజన్ కు చెందిన సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ తన జన్మదినం సందర్భంగా ఔదార్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన దృష్ట్యా పేద విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ లను పంపిణీ చేసి ఉదారతను చాటడం హర్షించదగ్గ విషయం అన్నారు. కోవిడ్ 19 లో 615కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరుకులను అందించారని గుర్తు చేశారు. కోవిడిలో మృతి చెందిన వారి అంతక్రియలను సైతం నిర్వహించారన్నారు. కుల మతాలకతీతంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, ఫుడ్ ఫర్ హంగర్ కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం 250 మందికి సరిపడా అంగడిలో ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గోల్డెన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంఏ మతినున్న హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 3,500 లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ సిస్టంను విరాళంగా ఇచ్చారని చెప్పారు. రెగ్యులర్గా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. మృత్యువుతో పోరాడే రోగులకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ను సైతం అందుబాటులోకి తెచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా మానవసేవయే మాధవసేవ పరమావధిగా శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రంజాన్ మాసంలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి క్రీడలను సైతం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. పైన పేర్కొన్న కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కిసాన్ నగర్ లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటారు. మానవాళికి నిదర్శంగా నిలిచిన బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో తరిస్తున్న ఎంఏ మతిన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్ది వేణు, తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, నగునూరి వేణు, మంద విజయ్, డాక్టర్ అస్మత్, మాడిశెట్టి రాము, తాళ్లపల్లి చిన్న, కీర్తి శ్రీను, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, మొహసీన్, అహ్మద్, గోటికార్ ప్రకాశ్, పోలోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవంగర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పాదర్స్ డే వేడుకలు

**పెద్దవంగర,15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లొ జరిగిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ మెంబర్లుగా ఎడవెల్లి మధుసూదన్ రెడ్డితండ్రి గారైన ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు జలగం సతీష్ తండ్రి గారైన జలగం చంద్రయ్యకి లయన్స్ సభ్యులు ముత్తినేని శ్రీనివాస్.తంగళ్ళపల్లి మల్లికార్జున చారి. అన్నపురం రవి.రాపోలు శ్రీనివాస్.ఏదునూరి శ్రీనివాస్. ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా పుత్రులు తండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉంటుందని తెలిపారు

## రైలు కిందపడి మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

**కాజీపేట:జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుర్తు తెలియని రైలు కింద పడి మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కాజీపేట రైల్వే సీఐ వద్దే నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం వినాయక వీధికి చెందిన కలవచర్ల రాజేంద్రం (76) ఇతను గత 6 నెలలుగా మతిస్థిమితం లేక తీవ్రంగా బాధపడుతున్నాడు. ఆదివారం హసన్ పర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఉద్యోగుల సమాచారం మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. మృతుని కి భార్య ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు.

# ఆధునిక వసతులతో మోడల్ పోలీస్ స్టేషన్లు

**● 3 కోట్ల 50 లక్షల రూపాయలతో బొల్లారం పోలీస్ స్టేషన్.. ● 2 కోట్ల 50 లక్షల రూపాయలతో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ ● బొల్లారం పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ● ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆధునిక వసతులతో పటాన్చెరు నియోజకవర్గంలో మోడల్ పోలీస్ స్టేషన్లు నిర్మిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 248 లో ఒక ఎకరా స్థలంలో హెట్రో లేబరేటరీస్ ఫార్మా కంపెనీ సౌజన్యంతో మూడు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మోడల్ పోలీస్ స్టేషన్ పనులకు ఆదివారం ఉదయం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఐజి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఎస్పీ పరితోష్ సంతోష్ కుమార్ లతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లోను హెట్రో లేబరేటరీస్ సౌజన్యంతో రెండు పోట్లా 50 లక్షల రూపాయలతో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు, కొల్లూరు, పోలీస్ స్టేషన్లను పునర్నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతో పూర్తి స్థాయి వసతులతో వీటిని నిర్మిస్తున్నామని తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న హెట్రో లేబరేటరీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్,



హెట్రో లేబరేటరీస్ డైరెక్టర్ జి. మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి బాబు, సిఐలు వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, స్వామి గౌడ్, నరేష్, నయిమొద్దీన్, లాలు నాయక్, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి,పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నెక్కొండ జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామం లోని చిరబోయిన ఇస్తారి -యాకమ్మ ల మనువడు, చిరబోయిన కోమల - యాదగిరి దంపతుల కుమారుడైన చిరుబోయిన సురేష్- భానుశ్రీ ల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, చిన్నకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి రంజిత్ మాజీ వార్డు మెంబర్, ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి, కునుసోతు శ్రీను, గంగపురి చంద్ర మౌళి గౌడ్, అన్నబోయిన రాజు ,కొయ్యడ రాజు మరియు ఇతర గ్రామస్తులు చింతల అశోక్, చిరబోయిన నాగార్జున్, కొయ్యడ అనిల్, గంగపూరి సుధాకర్, కారోబార్ పిట్టల రాజకుమార్, ఇండ్ల యాకాంబరం పాల్గొన్నారు.



## తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన హుజూరాబాద్ యువ నాయకులు

**హుజురాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక సంస్థల విషయాలపై చర్చించారు.యువతకు రాజకీయాల్లో మంచి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను యువ నాయకులు కోరారు. అలాగే, నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ సమస్యలపై దృష్టి సారించాలని టీపీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ యూత్ కాంగ్రె స్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, హు జూరాబాద్ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు బోయినిహనుమానుప్రసాద్, కమలాపూర్ ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షు డు బొంకూరి కుమార్ యాదవ్, మరియు కమలాపూర్ ఎన్ఎస్‌యూఐ నాయకుడు బొంకూరి రమేష్ పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ మహా ధర్నాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**● ఆపరేషన్ కగారు పేరిట కొనసాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలి ● కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి**

**జవహర్ నగర్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసి గిరిజనుల అదేవిధంగా వారికి అండగా ఉన్న మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం పారా మిలీటర్ దళాలను మద్యభారతంలోకి పంపించి, ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసులను కాల్చి చంపడం జరుగుతుంది. దీనికి వ్యతిరేకంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు అనగా 15. 6.2025 న వాల్ పోస్టర్ ఆవిష్కరించి హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌకులో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని 17.06.2025 తేదీ జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు జవహర్ నగర్, అంబేద్కర్ నగర్, ప్రగతి నగర్ చెన్నాపురం ల లొ అంటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సిపిఎం పార్టీ కార్యదర్శి టి శివన్నారాయణ, సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ వెంకటాద్రి, నాగేష్, డివైఎఫ్ఐ నాయకులు కె బాలు, స్ఫూర్తి గ్రూపు నాయకులు కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొనడం జరిగినది.



## పంచాయతీ కార్యదర్శి పరమేష్‌కీ జాతీయ స్థాయి అవార్డు





**పెద్దవంగరజూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం లోని వడ్డేకొతపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలాయములో వీదులు నిర్వాహస్తున్న పంచాయతీ కార్యదర్శి పరమేష్ కీ ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ వారు త్యాగరాయ గాన సభ హైదరాబాద్ నందు నిర్వహించిన కవి సమ్మేళనం లో కవిత గానం చేసినందుకు గాను పంచాయతీ కార్యదర్శి కవి పరమేశ్వర్ బీర్రు గారిని ఉత్తమ కవిగా గుర్తించి సినీ నటి శ్వేత బసరాజ్ గారిచే నంది అవార్డు తో సత్కరించి ప్రశంసా పత్రం ఇవ్వటం జరిగింది పత్రిక ప్రకటనలో తెలియచేసినారు

## మగవాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు..ఆడదాని ప్రేమకి ఏమున్నాయి



కొందరు దర్శకులు ఒకే మూసలో సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడుతున్నారు. కాని కొందరు మాత్రం ఫీల్ గుడ్ మూవీస్‌తో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రేమ కథల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ ఎమోషన్స్‌తో కూడుకున్న సన్నివేశాలతో ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్నారు. తాజాగా ఫణీంద్ర నర్సెట్టి ఓ అందమైన, భావోద్వేగంతో కూడిన ప్రేమ కథను ప్రేక్షకులకి అందించే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఈ దర్శకుడు మధురం షార్ట్ ఫిల్మ్, మను చిత్రాలతో రైటర్‌గా మంచి పేరు తెచ్చుకున్నాడు. చాలా గ్యాప్ తరువాత ' 8 వసంతాలు ' అనే సినిమాను తీశారు. ఈ చిత్రం జూన్ 20న రాబోతోంది చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే వదిలిన టీజర్, పోస్టర్, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తాజాగా ట్రైలర్ విడుదల కాగా, చూస్తుంటే ఇది.. అమ్మాయి ప్రేమ కథలో నుండి తీసిన సినిమాగా అర్థమవుతుంది. అమ్మాయి వేదన, ఆమె బాధ అన్నింటిని చిత్రంలో చక్కగా చూపించనున్నట్టు తెలుస్తుంది. ట్రైలర్ మాత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. డైలాగ్స్ మాత్రం నేరుగా గుండెల్లో గుచ్చుకుంటున్నాయి. 'చూడమ్మా ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు.. అంత్యక్రియలకు వాళ్లు పనికి రారు'..'ఆడవాళు పనికి రారా పేగు పంచి ప్రాణం పోయగలిగిన మేము.. చితి ముట్టించి మోక్షం ఇప్పించలేమా?'.. 'నా ఆనందాన్ని, మిమ్మల్ని సొంతం చేసుకోవాలనే ఆలోచనలో కాకుండా మీరు ఎదురుగా ఉన్నప్పటి క్షణాల్ని ఆస్వాధించడంలో వెతుక్కున్నా'..'ప్రేమ.. జీవితంలో ఒక దశ మాత్రమే.. అదే దిశ కాదు'..'మగాడి ప్రేమకి సాక్ష్యాలుగా పాలరాతి సౌధాలు, భాగ్య నగరాలున్నాయి.. ఆడదాని ప్రేమకేమున్నాయి.. మనసులోనే సమాధి చేసుకున్న జ్ఞాపకాలు తప్ప'.. అనే డైలాగ్స్ సినిమాలోని డెప్త్ ఎలా ఉందో తెలియజేస్తుంది. మార్షల్ ఆర్ట్స్ కాన్సెప్ట్, న్యూ ఏజ్ రొమాంటిక్ డ్రామా చిత్రంలో రవితేజ దుగ్గిరాల , హను రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించారు. హృద్యమైన పదాలతో సినిమా ఎలా ఉండబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా చెప్పకనే చెప్పినట్టు అర్థమవుతోంది.

## 'కాంతార' షూటింగ్‌లో నటుడు రిషబ్ షెట్టికి ప్రమాదం



కన్నడ నటుడు రిషబ్ షెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్1కి వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గతేడాది ఈ సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్ట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు ప్రమాదం చోటు చేసుకోగా.. ఆ తర్వాత కొన్నిరోజులకే కపిల్ అనే నటుడు నదిలో కొట్టుకుపోయి చనిపోయాడు. మరోవైపు అదే నెలలో రాకేశ్ పూజారి అనే మరో నటుడు గుండెపోటుతో కన్నుమూయగా.. నిన్న శనివారం రోజున కాంతారలో నటిస్తున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కళాభవన్ నిజూ (43) సైతం గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలు మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో నటుడు రిషబ్ షెట్టి కూడా ఉండడం విశేషం. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతుండగా.. ఈ షూటింగ్‌లో పాల్గోన్న నటుడు రిషభ్‌షెట్టితో పాటు 30 మంది ఆర్టిస్ట్‌లు కలిసి ప్రయాణిస్తున్న బోట్ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే వారందరూ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనలో కెమెరాతో పాటు సాంకేతిక పరికారలు కొట్టుకుపోగా.. రిషభ్‌తో పాటు పలువురు నటులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## ముంబై లోకల్ ట్రైన్‌లో నటి మాళవికాకు చేదు అనుభవం.. స్పందించిన ముంబై పోలీసులు



తంగలాన్, మాస్టర్ వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది నటి మాళవిక మోహనన్. అయితే ఈ నటి తనకు ముంబై లోకల్ ట్రైన్‌లో ఎదురైన ఒక చేదు అనుభవం గురించి తాజాగా పంచుకోగా.. దీనిపై స్పందించారు ముంబై పోలీసులు. మాళవికా మోహనన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కాలేజ్ డేస్‌లో రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ముంబై లోకల్ ట్రైన్‌లో తన స్నేహితురాళ్లతో కలిసి ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగిందని వివరించారు. మేము కూర్చున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ దాదాపు ఖాళీగా ఉందని, అప్పుడు ఒక వ్యక్తి కిటికీ గ్రిల్‌కు దగ్గరగా వచ్చి, ఏక్ చుమ్మా దేగి క్యా? (ఒక ముద్దు ఇస్తావా?) అని అసభ్యంగా అడిగాడని మళావిక తెలిపారు. ఆ సమయంలో తాము ముగ్గురం పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయామని, ఏం చేయాలో తెలియక భయంతో వణికిపోయామని ఆమె పేర్కొన్నారు. సుమారు 10 నిమిషాల తర్వాత తదుపరి స్టేషన్ రావడంతో ప్రయాణికులు కంపార్ట్‌మెంట్‌లోకి రావడంతో తాము ఊపిరి పీల్చుకున్నామని చెప్పారు. అయితే ఈ సంఘటనపై ముంబై పోలీసులు తమ అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ద్వారా స్పందించారు. డియర్ మాళవిక గారు.. "మీరు మీ అనుభవాన్ని పంచుకోవడం, నగరంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేయడం మేము చూశాం. ఇలాంటి అనుభవాలు షాకింగ్‌గా ఉండటమే కాకుండా దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తాయని మేము అర్థం చేసుకోగలం. కాబట్టి, పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా, నగరంలో ఏ ప్రదేశంలోనైనా మీకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే, దయచేసి 112/100 నంబర్‌లకు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా చేయకపోవడం వల్ల నేరస్థులు మరింత ధైర్యం పొందుతారు అని పోలీసులు తెలిపారు. ముంబై నగరం మహిళలకు ఎప్పుడూ సురక్షితమైనది, దానిని మరింత మెరుగుపరచడానికి మేము ఎటువంటి ప్రయత్నం వదిలిపెట్టము. ఒకసారి ఫిర్యాదు చేస్తే, నేరస్థుడిని చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షిస్తామంటూ ముంబై పోలీసు విభాగం తెలిపింది.

## ఫాదర్స్ డే స్పెషల్.. తొలిసారి కూతురి ఫేస్ రివీల్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేష్ సుజాత జంట





బుల్లి తెరపై ఎంతో ప్రజాదరణ పొందిన షో జబర్దస్త్. ఈ కార్యక్రమం ద్వారా పాపులర్ అయిన జంటలలో రాకింగ్ రాకేష్ %-% సుజాత జోడీ ఒకటి. వీళ్ల కామెడీ టైమింగ్, స్కిట్లలో ఉండే సరదా పంచులు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. ఇక వీరి మధ్య కెమిస్ట్రీకి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. రాకేష్ యాక్టింగ్‌తో పాటు డైలాగ్ డెలివరీలోనూ మంచి పట్టు చూపిస్తుంటే, సుజాత తన హావభావాలతో, సహజ నటనతో స్కిట్‌కు జీవం పోసేది. అయితే జబర్దస్త్‌లో కామెడీ చేస్తూ నవ్వించే రాకేష్ ఇంట్లో చాలా సీరియస్‌గా ఉంటాడని ఆమె తల్లి ఓ సందర్భంలో తెలిపారు. పెద్దకొడుకు అవ్వడం వల్ల తాము కూడా అతడికి గౌరవం ఇస్తామని.. రాకేష్ ఇంటికి వస్తే అంతా సైలెంట్ అయిపోతారని తల్లి జయలక్ష్మి వెల్లడించారు. నవరాత్రి పర్వదినాలలో మా ఇంటికకానీ, ఇప్పుడు మనవరాలు, కోడలు రావడం వల్ల ఇంట్లో సందడిగా ఉంటోందని అన్నారు. రాకేష్-సుజాతలు 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. రాకేష్-సుజాత జంట సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. వారి పెళ్లి, సుజాత ప్రగ్నెంట్, సీమంతం ఫోటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేవారు. తాను తండ్రి అయిన సమయంలో హాస్పిటల్ నుంచి సుజాత, పాప ఫోటోలు షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ చేసారు జబర్దస్త్ రాకేష్. నవరాత్రి పర్వదినాలలో మా ఇంటికి మహాలక్ష్మి వచ్చింది అని తెలియజేయడం చాలా ఆనందంగా ఉంది అంటూ రాసుకొచ్చారు. అయితే ఇన్నాళ్లు తమ కూతురి ఫేస్ రివీల్ చేయకుండా జాగ్రత్త పడ్డ ఈ జంట నేడు ఫాదర్స్ డే సందర్భంగా తమ కూతుర్ని మొదటి సారి చూపిస్తున్నాం అంటూ జబర్దస్త్ రాకింగ్ రాకేష్ %-% సుజాత పలు ఫోటోలు షేర్ చేసారు. ఈ క్యూట్ ఫ్యామిలీ ఫోటోలు వైరల్ గా మారాయిరాకింగ్ రాకేష్ తన స్కిట్స్‌తో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. పలు సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రలు చేశాడు. అలాగే పలు టీవీ షోలు కూడా చేస్తున్నాడు రాకేష్. ఇక సుజాత కెరీర్ బిగినింగ్‌లో న్యూస్ ప్రజెంటర్ గా చేసింది. ఆ తర్వాత బిగ్ బాస్ లో పాల్గొంది. బిగ్ బాస్ ద్వారా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది సుజాత. ఇక ఈ జంట లవ్లీ కపుల్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## దేవర 2' కోసం వెయిట్ చేస్తున్న.. కొరటాల శివకి ఎన్టీఆర్ స్పెషల్ బర్త్‌డే విషెస్



అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం దేవర. సముద్రంపై ఆధారపడిన ప్రజల జీవితాలపై వచ్చిన ఈ చిత్రం గతేడాది విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుంది. ఇదిలావుంటే నేడు ఈ చిత్ర దర్శకుడు కొరటాల శివ పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ కూడా శివకి బర్త్‌డే విషెస్ తెలిపాడు. పుట్టినరోజు శుభాకాంక్షలు శివ!. మాట్లాడకుండానే, మౌనంగానే తన బలాన్ని చూపించే సినిమా మేకర్ మీరు. మీరు మరెన్నో స్ఫూర్తిదాయకమైన కథలను తీయాలని, మాకు గుర్తుండిపోయే మరెన్నో మంచి క్షణాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను. దేవర 2తో మళ్లీ మీతో కలిసి ప్రయాణం చేయడానికి వేచి చూడలేకపోతున్నానుఅంటూఎన్టీఆర్‌రాసుకోచ్చాడు

## మోహన్ బాబుని కాల్చి చంపేస్తానన్న మోహన్ లాల్..



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందింది. భారీ పాన్ ఇండియన్ మూవీగా రూపొందిన కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో, స్టార్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ విష్ణు కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా మారనుంది. ఈ సినిమాలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండడంతో పాటు నిర్మాతగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విశేషం ఏమిటంటే .. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పలు ఇండస్ట్రీ స్టార్ నటులు ఈ చిత్రంలో భాగమవుతున్నారు. అందుకే ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. ఇక సినిమా విడుదల సమీపిస్తున్న వేళ, మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, తాజాగా కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మంచు విష్ణు, మోహన్ బాబు, డైరెక్టర్ ఆంటోనీ తదితర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ .. "ఇప్పటివరకు నేను కలిసిన స్వీటెస్ట్ పర్సన్స్ లో మోహన్ బాబు సర్ ఒకరు. ఆయన సుమారు 600 సినిమాల్లో నటించడం నిజంగా అద్భుతం అంటూ మోహన్ బాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతలో ఒక సరదా సంభాషణను మోహన్ బాబు.. మోహన్ లాల్‌తో షేర్ చేస్తూ .."మీరు నటించే సినిమాలో నేను విలన్‌గా నటించాలనుంది" అన్నారు. దీనికి మోహన్ లాల్ స్పందిస్తూ.."మీరే హీరో, నేనే విలన్‌గా చేస్తా%ా% ఆ ఛాన్స్ నాకు ఇవ్వండి" అంటూ నవ్వుతూ చెప్పారు. ఆంటోనీ ఇది సాధ్యమవుతుందా అని మోహన్ లాల్ కింద ఉన్న డైరెక్టర్ ను అడగ్గానే ఆయన ఓకే అన్నారు. వెంటనే మోహన్ లాల్ నవ్వుతూ.. "నేను విలన్ అయితే ఫస్ట్ సీన్‌లోనే మిమ్మల్ని కాల్చి చంపేస్తా అని అన్నారు. అయితే మోహన్ లాల్ ఈ మాటలు మలయాళంలో చెప్పడంతో మోహన్ బాబుకి అర్థం కాలేదు. వెంటనే విష్ణు వాటిని తెలుగులోకి అనువదించగా, మోహన్ బాబు నవ్వుతూ "వద్దు వద్దు%ా% అలా చేయొద్దు" అంటూ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు ఈ కాంబినేషన్‌ని తెరపై చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## దీపికా డిమాండ్లు అసాధారణమేమీ కావు.. దర్శకుడు కబీర్ ఖాన్ వ్యాఖ్యలు





బాలీవుడ్ టాప్ హీరోయిన్ దీపికా పదుకొణె ఓ కీలక ప్రాజెక్టు నుంచి తప్పుకున్నది. దీనికి ప్రధాన కారణం ఆమె పెట్టిన డిమాండ్లే కారణమన్న వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీపికా పనివేళలతో పాటు రూ.25 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలపై ప్రముఖ దర్శకుడు కబీర్ ఖాన్ స్పందించారు. 'భజరంగీ భాయీజాన్', 'చందూ ఛాంపియన్' తదితర హిట్ సినిమాలను తెరకెక్కించిన దర్శకుడు.. దీపికా చేసిన డిమాండ్లు అసాధారణం కావని, న్యాయంగానే ఉన్నాయని వ్యాఖ్యానించారు. 'చిత్ర పరిశ్రమలో పని చేసే వారందరికీ వ్యక్తిగత జీవితం ఉంది. ఆరోగ్యం కూడా ముఖ్యం. స్టార్ హీరోలైన ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్ కూడా రోజుకు 8 గంటల షిఫ్ట్‌ల్లోనే పని చేస్తారు. అలాంటప్పుడు దీపికా చెప్పిన పని గంటల విషయంలో విమర్శలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు' అని కబీర్ ఖాన్ అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. 'నేను ఎప్పుడూ 12 గంటలకు మించిన షూటింగ్ చేయలేదు. ఆదివారాల్లో షూటింగ్‌లు పెట్టను. నటీనటులు తమ వ్యక్తిగత జీవితాలను పూర్తిగా త్యాగం చేయాలనే ఆలోచనను నేను ఒప్పుకోను' అని స్పష్టం చేశారు. రూ.25 కోట్ల పారితోషికం డిమాండ్‌పై కూడా స్పందించిన కబీర్ ఖాన్ 'ప్రేక్షకాదరణ ఉన్న నటీనటులు తమ మార్కెట్ విలువకు తగిన పారితోషికం కోరడం సహజం. అది వారి స్టార్‌డమ్ ఆధారంగా నిర్ణయించాలి. వ్యక్తిగతంగా కాదు' అని పేర్కొన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. దీపికా పదుకొణె మాత్రం ఈ వివాదంపై ఇప్పటికీ అధికారికంగా స్పందించలేదు. అయితే, బాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు ఈ విషయంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వాస్తవానికి సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' మూవీ తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా తీపికా పదుకొణేను తీసుకోవాలని భావించారు. దీనిపై దీపికాను సంప్రదించగా.. భారీగా పారితోషకంతో పాటు 8గంటల షిఫ్ట్‌లోనే పని చేయనున్నట్లు స్పష్టం చేసినట్లుగా వార్తలు వచ్చాయి ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ వైరల్ అయ్యింది. 'అధికారికంగా ఒప్పందం చేసుకోకపోయినా..కథ ఎవరికీ చెప్పొద్దనే నియమాన్ని పాటించాలి. నీపై నమ్మకంతో కథ మొత్తం చెప్పాను. కానీ, నువ్వు కథను రివీల్ చేసి నీ నిజస్వరూపం ఏమిటో బయటపెట్టుకున్నావు. ఒక సినిమా కోసం కొన్నేళ్లు కష్టపడాలి. అది నీకు తెలియదు. అర్థం కాదు కూడా. అయినా భయపడేది లేదు. నువ్వు కథ మొత్తం చెప్పినా నాకేమి ఫరక్ పడదు' అంటూ సందీప్‌రెడ్డి వంగా ఫైర్ అయ్యారు. అయితే, ఓ వెబ్‌సైట్‌లో స్పిరిట్ కథ బయటకు వచ్చింది. ఇందులో ఇంటిమేట్ సీన్స్ ఎక్కువ ఉన్నాయని.. ఏ రేటెడ్ మూవీ అంటూ ఆ సైట్‌లో పేర్కొనగా.. దీపికా వల్లే మూవీ స్టోరీ బయటకు వచ్చినట్లుగా సందీప్‌రెడ్డి వంగా భావించినట్లుగా పేర్కొంటున్నారు. ఆ తర్వాత మూవీ టీమ్ 'స్పిరిట్' మూవీలో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రిని తీసుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.

## కాపీ చేస్తాడంటూ ట్రోల్స్.. స్పందించిన అట్లీ



రాజా రాణి వంటి తొలి చిత్రంతోనే తనదైన ముద్ర వేసుకున్న కోలీవుడ్ దర్శకుల్లో అట్లీ ఒకరు. ఆ తర్వాత తెరి, మెర్సల్, విజిల్, జవాన్ వంటి చిత్రాలతో స్టార్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే కేవలం సున్నితమైన ప్రేమకథలనే కాకుండ, పదునైన, స్టైలిష్ యాక్షన్ డ్రామాలను కూడా అంతే సమర్థవంతంగా తెరకెక్కించగల సత్తా ఆయనకు ఉందని నిరూపించుకున్నారు. అయితే, అట్లీ తీసే సినిమాలపై తరచుగా ఒక విమర్శ వినిపిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అట్లీ కాపీ చేస్తాడంటూ ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ కాపీ ఆరోపణలపై అట్లీ తాజాగా స్పందించారు. తన సినిమాల్లో చూపించిన సంఘటనలు, పాత్రలు తన నిజ జీవిత అనుభవాలు లేదా ఇతరుల స్ఫూర్తితో తెరకెక్కించినవే అని ఆయన వివరించారు. ఈ వ్యాఖ్యలు అట్లీపై వస్తున్న విమర్శలకు ఒకరకంగా సమాధానంగా నిలిచాయి. ప్రస్తుతం అట్లీ, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్తో కలిసి ఒక భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయి హంగులతో, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోందని సమాచారం. ఈ చిత్రం అట్లీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సినిమాతో అట్లీ తనపై వస్తున్న విమర్శలకు ఏ మేరకు చెక్ పెడతారో చూడాలి.